neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 13 బుధవారం మే 2026 సంపుటి : 15 సంచిక :359 పేజీలు 12 వెల : 5/-

## పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

- చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది
- పొన్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న పిసిసి చీఫ్

హైదరాబాద్,మే12నీలగిరి వార్త

తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.



# ధాన్యం సేకరణలో ... నిర్లక్ష్యం సహించం

- సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు
- ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే
- అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ
- లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి
- కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్,మే12నీలగిరి వార్త

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. మంగళవారం.. ...మిగతా 2 లో...




## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

- బ్రిటిష్ హయాంలో నరక కూపాలుగా జైళ్లు
- తానూ ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లి వచ్చా
- చంచల్‌గూడాలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభంలో గవర్నర్

02



## బండి కుమారుడిని తప్పించే యత్నం

- సిట్ విచారణ పేరుతో కాలయాపన
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

...మిగతా 2 లో...

# నీట్ పరీక్ష రద్దుపై మండిపడ్డ రాహుల్

న్యూఢిల్లీ,మే12నీలగిరి వార్త



నీట్ ప్రశ్నాపత్రం లీక్ కారణంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని లక్షల మంది కష్టాన్ని, కలల్ని బీజేపీ ప్రభుత్వం ఛిద్రం చేసిందని విమర్శించారు. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదని, యువత భవిష్యత్తును కాలరాసే నేరమని ఆరోపించారు.

...మిగతా 2 లో...



## హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరథ్

- 14న విచారించనున్న వెకేషన్ బెంచ్

హైదరాబాద్,మే12నీలగిరి వార్త

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ హైకోర్టును ఆశ్రయించారు.

...మిగతా 2 లో...

## తమిళ సిఎం విజయ్ సంచలన నిర్ణయం

- బడులు, గుడులు,బస్టాండ్ల వద్ద వైన్ షాప్‌ల ఎత్తివేత
- రెండువారాల్లోగా మూసేయాలంటూ ఆదేశాలు
- విజయ్ సోషల్ మీడియాకు పెరుగుతున్న ఆదరణ



చెన్నై,మే12నీలగిరి వార్త

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు, దేవాలయాలు, బస్‌స్టాండ్స్‌కి 500 మీటర్ల దూరంలో ఉన్న 717 వైన్ షాపులన్నిం టినీ క్లోజ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ...మిగతా 2 లో...

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

- రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి




హైదరాబాద్,మే12నీలగిరి వార్త

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ...మిగతా 2 లో...

## సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యసేవల ట్రయల్ రన్...

- స్వయంగా పరిశీలించిన మంత్రి దామోదర
- జూన్‌లో ప్రారంభిస్తామని వెల్లడి

03

## నేషనల్ డెయిరీతో నార్మల్ ఒప్పందం

- పాడిరైతులకు తొలుత పదికోట్లు చెల్లింపు

03


# కిరాణం షాప్ ముసుగులో బెల్ట్ షాప్ దందా..!

-ఇంద్రానగర్‌లో మందుబాబుల అడ్డాగా మారిన దుకాణం

-పాఠశాల పక్కనే మద్యం విక్రయాలు..

-అధికారుల మౌనం పై గ్రామస్తుల ఆగ్రహం

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:




ఎల్కతుర్తి మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో కిరాణం షాప్ ముసుగులో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి ఎల్కతుర్తి--సిద్దిపేట జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ దుకాణం సాయంత్రం వేళల్లో మందుబాబుల అడ్డాగా మారుతుండటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రతి రోజు సాయంత్రం పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుతున్న మందుబాబులు బహిరంగంగా మద్యం సేవిస్తూ గ్రామ రాజకీయాలపై చర్చలు జరుపుతూ తరచూ గొడవలకు దిగుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు కేకలు గోలలు అసభ్య ప్రవర్తనతో మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు మరోవైపు ఈ దుకాణానికి సమీపంలోనే ప్రైవేట్ విద్యాసంస్థ ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి విద్యాసంస్థల సమీపంలోనే మద్యం పాన్ మసాలా తంబాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు"అధికారులకు కనిపించడంలేదా..? లేక చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారా..?" అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్థానిక పోలీసులు స్పందించి కిరాణం షాప్ ముసుగులో సాగుతున్న ఈ అక్రమ బెల్ట్ షాప్‌ను శాశ్వతంగా మూసివేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు గ్రామ సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకుని యువత భవిష్యత్తును కాపాడాలని మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు ఇంద్రానగర్‌లో బహిరంగంగా సాగుతున్న ఈ బెల్ట్ షాప్ దందాపై అధికారులు ఎప్పుడు చర్యలు తీసుకుంటారో చూడాలి

## నీట్ పేపర్ లీకేజీకి కేంద్రానిదే బాధ్యత

- పేపర్ లీకేజ్‌పై సమగ్ర విచారణ చేపట్టాలి
- ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్,మే12నీలగిరి వార్త

దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్ట్ ఏజెన్సీ, సెంట్రల్ ఎడ్యుకేషన్ మినిస్టీ, కేంద్రంలో అధిద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ చేపట్టాలన్నారు. దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై సమాధానం చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు. నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు. రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంపీ చామల కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ధాన్యం సేకరణలో ... నిర్లక్ష్యం సహించం

మొదటిపేజీ తరువాయి

జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు తలెత్తవని.. ఏ సమస్య వచ్చినా కలెక్టర్లదే బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు

# ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మే12 నీలగిరి వార్త:**

స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని, శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు. మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జె÷న్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు. ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మరోసారి తప్పుచేసే ఆలోచన రాకుండా ఖైదీల్లో పరివర్తన తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభించారు. ఇప్పటికే గోవా, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో జైలు మ్యూజియాలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు కూడా ఈ జాబితాలో చేరింది. జైల్ మ్యూజియంలో జైలు చరిత్ర, ఉపయోగించిన పాత వస్తువులు, ఖైదీల జీవితం, శిక్షల విధానాలు వంటి అంశాలను ప్రదర్శించనున్నారు. ఇది విద్యార్థులు, పర్యాటకులు, సాధారణ ప్రజలకు జైలు వ్యవస్థ గురించి అవగాహన కల్పించడానికి ఉపయో గపడనుంది. 'ఫీల్ ది జైల్' బ్యారక్ ద్వారా సాధారణ ప్రజలు ఒకరోజు జైలు జీవితాన్ని అనుభవించేలా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించి రిజర్వేషన్ చేసుకున్నవారు జైలు రూల్స్ ప్రకారం ఒక రోజు బ్యారక్‌లో ఉండి, జైలు ఆహారం, రొటీన్ కార్యకలాపాలు, శిక్షల వాతావరణాన్ని అనుభవించవచ్చు. ఇది జైలు జీవితం ఎంత కష్టమో అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని అధికారులు తెలిపారు.

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని చెప్పారు. మంగళవారం గృహనిర్మాణశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలను ఈనెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారు చేస్తామని పొంగులేటి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. హైదరాబాద్‌లో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ సూచన మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటింధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహ్మద్ అజారుద్దీన్, శాసన మండలిలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదన్నారు. అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి ప్రభుత్వం నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో 2 బిహెచ్ కె ఇండ్లను నిర్మించి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వారికి కేటాయించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇండ్లు తీసుకున్న లబ్దిదారులు అక్కడ నివసించడానికి సంసిద్ధతం వ్యక్తం చేయడం లేదని క్షేత్ర స్థాయి పరిశీలనల్లో స్పష్టమైందన్నారు. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ స్థలాలు, మురికివాడలు, భూదాన్, గతంలో వివిధ పథకాల కింద నిర్మించిన ఇళ్లు శిధిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని అధికారులను ఆదేశించారు. 2 బిహెచ్ కె ఇండ్లకు లబ్దిదారులను కేటాయించడానికి యుద్ధప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ నిర్వహివాటికి ఈ నెలాఖరు కల్లా లబ్దిదారులను గుర్తించాలని, అది కూడా ఆ కాలనీలకు అయిదు నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న వారినే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలన్నీ పూర్తైన ఇండ్లలో లబ్దిదారులు ఉండేలా చూసేలా నిరంతరం పర్యవేక్షించా లన్నారు. ఈ కాలనీల్లో మంచినీరు, డ్రైనేజి, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇండ్ల స్థలాలు ఉండి అర్హులైన లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, పనితీరు మెరుగుపడాలని అన్నారు. పిడిలు తమ పరిధిలో గతంలో నిర్మించిన జెన్‌ఎన్ యుఆర్‌ఎం, రాజీవ్ గృహకల్ప, వాంబే హౌసింగ్ కాలనీలన్నిటిని సందర్శించాలని స్పష్టంగా నిర్దేశిరచారు. అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో యుఎల్ సి భూములు కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా కొంత భాగాన్ని రిజిస్ట్రేషన్ చేశారని , స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకుని రాగా వెంటనే సంబంధిత సబ్ రిజిస్ట్రార్?పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాశ్వత భవనాలు లేని ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రెవెన్యూ, ఫారెస్టు సరిహద్దు వివాదాలకు ముగింపు పలికేలా రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.




# నీట్ పరీక్ష రద్దుపై మండిపడ్డ రాహుల్

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో రాహుల్ గాంధీ ఓ ట్వీట్ చేశారు. దేశవ్యాప్తంగా 22 లక్షల మందికి పైగా విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల త్యాగాలు, ఎన్నో కుటుంబాల ఆశలు ఈ అవినీతి పాలన వల్ల నాశనమయ్యాయని రాహుల్ గాంధీ అన్నారు. కొంతమంది తండ్రులు అప్పులు చేశారని, తల్లులు తమ నగలు అమ్మారని, లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివారని, అయితే పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా వ్యవస్థలో అవినీతి వారికి శాపంలా మారాయని విమర్శించారు. ప్రతిసారి పేపర్ మాఫియా తప్పించుకుంటోందని, నిజాయతీగా చదివిన విద్యార్థులే శిక్ష అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టం కాదు.. డబ్బు, పరిచయాలే భవిష్యత్తును నిర్ణయిస్తే విద్యకు అర్థమేంటి? ప్రధాని చెప్పే అమృత కాలం దేశ యువతకు విష కాలంగా మారింది' అని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, పరీక్షల నిర్వహణలో కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

# బండి కుమారుడిని తప్పించే యత్నం

మొదటిపేజీ తరువాయి

**నిజామాబాద్,మే12 నీలగిరి వార్త:**

:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడని అనడం హాస్యాస్పదమని అన్నారు. సిట్ విచారణ పేరిట నిందితుడిని సీఎం రేవంత్ రెడ్డి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఒక మైనర్ బాలికకు డ్రగ్స్ ఇచ్చి, మద్యం తాగించి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు వస్తున్నా.. పోలీసులు మూడు నెలలుగా ఫిర్యాదు తీసుకోకుండా తాత్సారం చేయడం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మీడియాలో వార్తలు వచ్చిన వెంటనే గత్యంతరం లేక పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. పోక్సో కేసులో బాధితురాలికి రక్షణ కల్పించాల్సింది పోయి.. ఆమెపైనే హనీట్రాప్ కేసు పెట్టడం దారుణమని మండిపడ్డారు. మైనర్ బాలిక హనీట్రాప్ చేస్తుందా అని ప్రశ్నించారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒక్కటేనని అర్థమవుతుందని అన్నారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒకటేనని అర్థమవుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌ది ఫెవికాల్ బంధమని విమర్శించారు. వీళ్లిద్దరూ కలిసి వ్యాపారాలు చేస్తున్నారని, కుంభకోణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందుకే కేంద్రమంత్రి కొడుకుపై ఇంత పెద్ద నేరం మోపబడినా ప్రభుత్వం మిన్నకుండిపోయిందని అన్నారు. ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా దీనిపై స్పందించకపోవడం వెనుక మర్మమేంటని ప్రశ్నించారు. పొద్దున లేస్తే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మీద విషం చిమ్మే బండి సంజయ్.. తన కొడుకు చేసిన నేరంపై ఏం సమాధానం చెబుతారని వేముల నిలదీశారు. తన కొడుకుపై వచ్చిన పోక్సో కేసుపై నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని.. ఈ కేసులో రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని.. బాధితురాలికి, ఆమె కుటుంబానికి తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు.రాష్ట్ర పోలీసులు ఇప్పటికైనా ఒత్తిళ్లకు లొంగకుండా చట్టాన్ని గౌరవించాలని, బాధిత మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామని స్పష్టం చేశారు.

# హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరథ్

మొదటిపేజీ తరువాయి

పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో మధ్యంతర బెయిల్ కోరుతూ బండి భగీరథ్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టుకు వేసవి సెలవులు కావడంతో వెకేషన్ బెంచ్‌లో పిటిషన్ వేశారు. పిటిషన్‌పై ఈనెల 14న హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ జరిపే అవకాశం ఉంది.అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బండి భగీరథ్ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసు సున్నితమైనది కావడంతో మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. ఇప్పటికే బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడం జరిగింది. సిట్ ఏర్పాటు నేపథ్యంలో మరోసారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసే అవకాశం ఉంది. మరోవైపు బండి భగీరథ్ కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అన్ని ఆధారాలను సేకరిస్తున్నామని, నేరం రుజువైతే నిందితుడిని కచ్చితంగా అరెస్ట్ చేస్తామని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ స్పష్టం చేశారు.

# తమిళ సీఎం విజయ్ సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి



తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ దుకాణాలను రెండు వారాల్లోగా మూసివేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత విజయ్ జారీ చేసిన తొలి ఉత్తర్వు ఇది. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో టాస్మాక్ 4,765 మద్యం దుకాణాలను నిర్వహిస్తోంది. వీటిలో 276 మద్యం దుకాణాలు ప్రార్థనా స్థలాల సమీపంలో, 186 విద్యా సంస్థల సమీపంలో, 255 బస్ స్టాండ్‌ల సమీపంలో ఉన్నాయి. వీటిని వెంటనే తొలగించాలని సీఎం ఆదేశించారు. కాగా మద్యం అమ్మకాల ద్వారానే రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. అయినప్పటికీ.. ప్రజా సంక్షేమం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. 2025 సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్రానికి రూ.48,000 కోట్ల ఆదాయం వచ్చినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇకపోతే తమిళనాట దళపతి విజయ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చ2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ఏకంగా 108 స్థానాల్లో విజయం సాధించింది. రెండు రోజుల క్రితం విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో అసెంబ్లీకి వెళ్లారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే తమిళనాడు సీఎంఓ ఆఫీస్ సోషల్ మీడియా ఖాతాల డీపీలు మారాయి. ముఖ్యమంత్రి విజయ్ ఫొటోలను డీపీలుగా పెట్టారు. విజయ్ ఫొటో డీపీగా పెట్టిన గంటల్లోనే మ్యాజిక్ జరిగింది. సోషల్ మీడియా ఖాతాలకు ఫాలోవర్స్ క్యూ కట్టారు. తమిళనాడు సీఎంఓ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు మొదట 4 లక్షల ఫాలోవర్స్ ఉండేవారు. విజయ్ ఫొటో పెట్టిన తర్వాత 16 లక్షలకు ఫాలోవర్స్ సంఖ్య పెరిగింది. ఇక ఎక్స్ ఖాతాకు కూడా 4 లక్షల మంది ఫాలోవర్స్ ఉండేవారు. ఇప్పుడు 22 లక్షల మంది అయ్యారు. అందుకే ఆయన తీసుకునే నిర్ణయాలకు ప్రజలు జై కొడుతున్నారు.

# చల్లా బ్రదర్స్ ని సన్మానించిన భక్తాంజనేయ స్వామి ఆలయ అర్చకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి, పట్టణం లో పేరుగాంచిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మి ప్రసాద్ సోదరులను భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు దరూరి రామానుజ చార్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. మంగళవారం నాడు హనుమాన్ జయంతి సందర్భంగా భక్తాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన పూజ లలో చల్లా బ్రదర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోఆలయ ఫౌండర్ సభ్యులు కొత్త ఆంజనేయులు పాల్గొన్నారు. అనంతరం ఆలయం వద్ద భానుపురి సేవా బృందం సభ్యుల ఆద్వర్యంలో జరిగిన బెల్లం పానకం పంపిణీ కార్యక్రమం లో చల్లా బ్రదర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము, వెంపటి శబరినాథ్, యామా సంతోష్ , కలకోట లక్ష్మయ్య లు పాల్గొన్నారు.




# ఐదో వార్డులో ఇంటింటి గణన లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనగణలలో భాగంగా దేవరకొండ మునిసిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ ఐదో వార్డులో మంగళవారం జీరో జీరో వన్ త్రీ నుండి 5 వ, వార్డు లో ఎన్యుమరేటర్ గీతారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఇంటి గణన సేకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ రామదుర్గా రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల గృహాలను గణన చేస్తున్నట్లు తెలిపారు. సూపర్వైజర్ తెర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మే 11 నుండి ప్రారంభమైన జన గణన జూన్ 9వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటికి వచ్చేఎన్యూమరైటర్ ఇళ్ల జాబితా సేకరణలో అడిగేటువంటి ప్రశ్నల కు సమాధానాలు ఇవ్వాలని తెలిపారు. ఉదాహరణకు కొన్ని ( ఇంటి నెంబరు, జనగణన జాబితాలో కేటాయించిన నంబరు, ఇంటిలో ఫ్లోర్ కు వాడిన మెటీరియల్, ఇంటి గోడల నిర్మాణంలో ప్రధానంగా వాడిన మెటీరియల్ ఇంటి పైకప్పు వాడిన మెటీరియల్, ఇంటిని ఎలా వాడుతున్నారు రెసిడెన్షియల్ గా , పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా ఖాళీగా ఉందా) ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు.



# డివిజన్ పరిధిలోని ఎంఈఓ లతో సమావేశం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండలో మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా దేవరకొండ డివిజన్ పరిధిలోని ఎంఈఓ ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా వారు కళాశాల వసతులు, వనరులు, వాతావరణం, అడ్మినిస్ట్రేషన్ ,అడ్మిషన్స్ తదితర అంశాలను పరిశీలించి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి కళాశాల సిబ్బంది పనితీరును కొనియాడారు. అనంతరం కళాశాల ఎన్రోల్మెంట్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా దేవరకొండ డివిజన్ లోని ఎంఈఓ లు మా కళాశాలను సందర్శించి మా కళాశాల యొక్క వనరులు వసతులు అభివృద్ధిని కొనియాడడం మాకు చాలా ఆనందకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఎంఈఓ ఆర్. నాగేశ్వరరావు, చింతపల్లి ఎంఈఓ ఎన్.అంజయ్య, దేవరకొండ ఎంఈఓ ఏ. మాతృనాయక్, నేరేడుగొమ్ము ఎంఈఓ టి.బ్రహ్మాచారి, డిండి ఎంఈఓ పి.నరసింహ, పీఏ పల్లి ఎంఈఓ ఏ.వెంకటయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




# నేడు ధ్వజ స్తంభ ప్రతిష్టాపన

**నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 12:**

మండలంలోని వడ్డేపల్లి లో శ్ శ్రీ సీతారామ లక్ష్మణ నవగ్రహ ధ్వజ స్తంభ వినాయక ప్రతిష్టాపన మహోత్సవం నేడు అత్యంత వైభవంగా జరుగనున్నది గ్రామంలో ఆధ్యాత్మిక పండుగ వాతావరణం నెలకొంది.శాస్త్రోక్తంగా ప్రతిష్టా క్రతువులువేకువజాము నుండే వేద పండితులు, అర్చక బృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహవాచనం అనంతరం యజ్ఞశాలలో హోమగుండాల మధ్య శాస్త్రోక్తంగా జపాలు, హోమాలు నిర్వహించారు. గ్రామ దేవతగా కొలిచే విశేష అభిషేకాలు నిర్వహించి, నిర్ణయించిన శుభ ముహూర్తంలో ప్రతిష్టా కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించన్నున ధ్వజ స్తంభానికి నవధాన్యాలు, రత్నన్యాసం చేసి వేద మంత్రాల మధ్య ప్రతిష్ఠించనున్నరు.నవగ్రహ ఆంజనేయ స్వామి భక్తుల కష్టాలను తీర్చి, గ్రహ దోషాలను హరించే నవగ్రహాలకు మరియు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు, శ్రీ సీతారామ లక్ష్మణ సమేత స్వామి వారి అనుగ్రహం గ్రామ ప్రజలందరిపై ఉండాలని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.ఎటు చూసినా గోవింద నామస్మరణలు, ఆంజనేయ స్వామి కీర్తనలతో మారుమోగుతున్నాయి.ప్రతిష్టాపన అనంతరం విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరవుతున్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

**దేవరకొండ నీలగిరి వార్త**

కళ్యాణ లక్ష్మి చెక్కులను అందుకుని సద్వినియోగం చేసుకోవాలని మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిగూడ తహసీల్దార్ ,డిప్యూటీ తహసీల్దార్, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, మండలంలోని అన్ని గ్రామాల, సర్పంచ్ లు,మాజీ ప్రజాప్రతినిధులతో, మర్రిగూడ మండల నాయకులందరితో కలిసి కల్యాణ లక్ష్మీ చెక్కులను కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీ లు,మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీ లు, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు, మర్రిగూడ మండల మాజీ ప్రజాప్రతినిధులు,వార్డ్ మెంబెర్స్, గ్రామ నాయకులు, మండల నాయకులు, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.






# ఘనంగా ప్రపంచ నర్సుల దినోత్సవం

## నర్సుల సేవలు వెలకట్టలేనివి

## మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ కొర్ర రాంసింగ్ ఆధ్వర్యంలో ప్రపంచ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పనిచేస్తున్న నర్సులకు ఏఎన్ఎం లకు ఆశా కార్యకర్తలకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాసారం అంబేద్కర్ ఏఎన్ఎం లు విజయ. విద్యావతి. ఆశా కార్యకర్త అలివేలు తదితరులు ఉన్నారు.




# అయ్యప్ప నగర్ లో అర్ధరాత్రి దొంగల సంచారం!

## పోలీసులకు సమాచారం ఇచ్చిన కాలనీ వాసి నవీన్

## పోలీసుల రాకతో పారిపోయిన దొంగలు

## కాలనీవాసులు రాత్రంతా జాగారం

## కచ్చితంగా దొంగలే అంటున్న కాలనీవాసులు!!

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో మళ్లీ దొంగల సంచారం మొదలైందని పట్టణ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి సంచరిస్తూ ఇండ్లను టార్గెట్ చేస్తున్నారని సిసి ఫుటేజీలలో స్పష్టమవుతుంది. ఇలాంటి దొంగలు ఇంటిలోకి చొరబడి తే భారీగా దొంగతనాలు జరిగే ఎటువంటి అవకాశం ఉంటుందని వారిని చూస్తే అర్థమవుతుందని అంటున్నారు.దేవరకొండలో సోమవారం రాత్రి దొంగ సంచరించినట్లు స్థానికులు పేర్కొన్నారు. స్థానిక అయ్యప్పనగర్ కాలనీలో అర్ధరాత్రి కుక్కలు బాగా మొరగడంతో స్థానికులు మేల్కొని గమనించగా దొంగ సంచరిస్తున్నట్లు అనుమానంతో స్థానికంగా ఉన్న యువకులు నల్లగాసు నవీన్ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనుమానితుడు అయ్యప్పనగర్ నుండి హనుమాన్ నగర్ లోకి ప్రవేశించినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు తీసుకోవడంతో దొంగ పరారయ్యాడు.





# విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి

## దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) దేవరకొండలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు (ఎడ్యుకేషన్ వీక్) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడు రోజుల ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఏడు రోజుల ప్రణాళికలో మొదటి రోజు సోమవారం ప్రారంభోత్సవంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పున్న శైలజ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎడ్యుకేషనల్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని, కళాశాల అభివృద్ధి కొరకు నా వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కళాశాల బ్రోచర్ ను ఆవిష్కరించడం జరిగింది. 11-17 వరకు విద్యా వారోత్సవాలు విద్యా వారోత్సవాలకు సంబంధించిన డే వైస్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా "విద్యా వారోత్సవాలు" కార్యక్రమం ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తామని అలాగే కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రతి ఒక్క సిబ్బంది ఎంతగానో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, ఐక్యు.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ కె.పృథు, తదితర అధ్యాపకులు అధ్యాపకేతరులు పాల్గొన్నారు.






# శ్రీ వేదాంత భజన మందిరంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

శ్రీ వేదాంత భజన మందిరం బొడ్రాయి బజార్ సూర్యాపేట నందు మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ క్షేత్ర పాలక అభయాంజనేయ స్వామి వారి కి ఆలయ ప్రధాన అర్చకులు దరూరి సింగరాచార్యులు ఆద్వర్యంలో మంగళవారం నాడు ఉదయం 41 పర్యాయములు భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణము, పంచామృత అభిషేకం, హనుమత్ ధ్వజం ఆవిష్కరణను భక్తుల హర్షధ్వానాల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి అష్టోత్తర శతనామావళి 1116 తమలపాకు లతో నిర్వహించి స్వామి వారి కి 12 రకాల ప్రసాదాలు నివేదన చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిచచారు. ఇట్టి కార్యక్రమములో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, బెల్లం పానకం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీ వేదాంత భజన మందిర అద్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరకంటి రాజశేఖర్, కోశాదికారి సోమా అశోక్, సోమా సుమన్, వీరవెల్లి రామ్మూర్తి, అంతటి దినేష్, శీలా శంకర్, ఓరుగంటి శేఖర్, కక్కిరేణి విజయ్, గిరి, అర్చకులు దరూరి రాఘవాచార్యులు మరియు భజన మందిర మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.




# ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట**

ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో, శాంతినగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి పర్వదినం ప్రజల్లో భక్తి, ధైర్యం, సేవాభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. సమాజంలో ఐక్యత, శాంతి నెలకొని ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, భక్తాంజనేయ దేవాలయ చైర్మన్ కొత్త ఆంజనేయులు, ఈవో లక్ష్మణరావు, శాంతినగర్ ఆలయ చైర్మన్ కొత్త పవన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలగాని బాలు గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ నాయుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, నారాయణ ప్రవీణ్ రెడ్డి,మద్దెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మలక్పేట సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్ ని సన్మానించిన లియాఫీ నాయకులు

## యాఫీ నాయకులను సన్మానించిన సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా గత రెండు సంవత్సరాలుగా పనిచేసే ఇటీవల బదిలీపై హైదరాబాద్ డివిజన్ మలక్పేట ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తున్న ఎస్. రాము చౌహాన్ ని సికింద్రాబాద్ డివిజన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ లియాఫీ నాయకుడు గులాం మహమ్మద్ పాషా, అనుపాటి లక్ష్మయ్య, నర్రా బాలు మాట్లాడుతూ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ మరెన్నో అవార్డులను పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తనను సన్మానించడానికి విచ్చేసిన లియాఫీ నాయకులను సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శాలువతో ఘనంగా సన్మానించారు.



# నడిగూడెంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.

## 11వేల తమలపాకులతో ఆకు పూజ,వేయి అరటి పండ్లతో ప్రత్యేక పూజలు.

నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :

స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పంచామృత ఫలరసాలతో స్వామి వారికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు.ఆ తర్వాత ఆకు పూజ, 1000 అరటి పండ్లతో పూజా కార్యక్రమాన్ని చేపట్టారు.ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, ఎస్ ఎన్ మూర్తి ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. హనుమాన్ జయంతి ప్రాధాన్యతను ఆకు పూజ ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. అంగరంగ వైభవంగా జయంతి వేడుకలు జరిగాయి. ఉదయాన్నే భక్తులు ఆలయానికి వచ్చారు. ఆకు పూజ, అభిషేకాలు, అరటి పండ్లతో నిర్వహించిన పూజా కార్యక్రమాన్ని కనుల విందుగా తిలకించి భగవంతుని కృపకు పాత్రులయ్యారు.తీర్థ ప్రసాదాల వినియోగం అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు ఆలయ కమిటీ సభ్యులు చేశారు.మంగళవారం రోజు హనుమాన్ జయంతి రావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల వీరబాబు, సర్పంచ్ దున్నా శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,మాజీ ప్రజా ప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ వీధుల గుండా స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని కోలాట బృందాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించారు.



# సేవలో ముందు నిలుస్తున్న భానుపురి సేవా బృందం సభ్యులు

నీలగిరి వార్త, సూర్యాపేట

సూర్యాపేట లో సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందు వరస లో నిలుస్తున్న భానుపురి సేవా బృందం ఆద్వర్యంలో స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయం ఎమ్మార్వో కార్యాలయం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా పెద్ద సంఖ్యలో వస్తున్న భక్తులకు బెల్లం పానకం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎల్లప్పుడూ భానుపురి సేవా బృందం సేవా కార్యక్రమాలలో అగ్రగామిగా ఉంటుందని, ఏరియా ఆసుపత్రిలో అల్పాహారం పంపిణీ , కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద బాటసారులకు మజ్జిగ పంపిణీ , అల్పాహారం పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మి ప్రసాద్ , భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము, వెంపటి శబరినాథ్, యామా సంతోష్ , కలకోట లక్ష్మయ్య లు పాల్గొన్నారు.



# రత్నవరం క్షేత్రంలో వైభవంగా హనుమాన్ జయంతి: ఆంజనేయుడికి 108 వెండి తమలపాకుల మాల సమర్పణ

నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :

స్థానిక రత్నవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దాసా ఆంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన ప్రముఖ భక్తులు, దాతలు సోమ శ్రీనివాసరావు - సీతమ్మ దంపతులు స్వామి వారికి అరుదైన కానుకను బహూకరించారు.

?భక్తిశ్రద్ధలతో వెండి మాల బహూకరణ?హనుమంతుడికి అత్యంత ప్రీతిపాత్రమైన తమలపాకుల సేవను పురస్కరించుకుని, శ్రీనివాసరావు దంపతులు 108 వెండి తమలపాకులతో ప్రత్యేకంగా తయారు చేయించిన హారాన్ని స్వామి వారికి సమర్పించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, మంత్రోచ్ఛారణల మధ్య ఈ వెండి తమలపాకుల మాలను దాసా ఆంజనేయ స్వామి వారి అలంకరణకు ఉవయోగించారు.?పులకించిన భక్తజనం?ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ, స్వామి వారి కృపతో తమ కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, లోక కల్యాణం కోసం ఈ చిన్న కానుకను సమర్పించుకున్నామని తెలిపారు. వెండి తమలపాకుల మాల అలంకరణతో స్వామి వారు దివ్యమంగళ స్వరూపంతో దర్శనమివ్వడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు.?ఘనంగా ప్రత్యేక పూజలు?హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, ఆకుపూజలు, సింధూర అలంకరణ మరియు ప్రత్యేక హారతులు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు దాతలు సోమ శ్రీనివాసరావు - సీతమ్మ దంపతులను శాలువాతో సత్కరించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నిట్ పరీక్ష పేపర్ లీక్ నిందితులను కఠినంగా శిక్షించాలి

## జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత

## మర్రి చెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్

దేవరకొండ నీలగిరి వార్త




కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నిట్ పరీక్ష పేపర్ లీక్ అయిందని విద్యార్థుల ఆశల ఆకాంక్షలపై నీరుగార్చే ప్రయత్నం చేశారని దేవరకొండ జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత మరి చెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ అన్నారు. నిట్ పరీక్షకు రెండు రోజుల ముందే పేపర్ లిక్ కావడం తో ఎంతో కష్టపడి చదువుకున్న విద్యార్థుల భవిష్యత్తు దారుణంగా మారిందని వారు అన్నారు నీట్ ను రద్దు చేయడం సరికాదని,వెంటనే సమగ్ర విచారణ జరిపి కారకులైన అధికారులను, నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి న్యాయం చేయాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.

.హనుమాన్ జయంతి సందర్భంగా హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో వేశీచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి దర్శనం చేసుకొని రాష్ట్ర ఇరిగేషన్ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి వర్యులు శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి పద్మావతి యొక్క పేరుమీద గోత్రనామాలు పూజలు నిర్వహించి స్వామివారి చెంత ప్రత్యేక పూజా కార్యక్రమం చేయించడం జరిగింది అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు దేవాలయ చైర్మన్ ఆంజనేయులు నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చికూరి అంజయ్య దేవాలయ కమిటీ నెంబర్ నాయకులు యంగళ రెడ్డి రామచంద్రారెడ్డి యంగళరెడ్డి రామ్మోహన్ రెడ్డి చీకూరి రామయ్య మల్లికార్జున్ నేలపట్ల లింగయ్య నందిగామ వీరబాబు మేళ్లచెరువు ముక్కంటి చలిగంటి జానయ్య చింతకాయల రాము చీకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు



# వివాహ ఖర్చులకు ఆర్థిక సహాయం అందించిన వడ్తే రమేష్ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన పద్మ కుమార్తె వివాహ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని వడ్తె రమేష్ నాయక్ మంగళవారం ఆర్థిక సహాయాన్ని 14 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాబా చేత అందించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ పేదరాలైన పద్మ తన కుమార్తె వివాహం నిశ్చయమైందని తనను ఆర్థిక సాయం అందించాలని కోరడంతో తనకు చేతనేనంత ఆర్థిక సహాయాన్ని తమ పార్టీ నాయకుడు చేత అందించానని తెలిపాడు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన పద్మ రమేష్ నాయక్ కు బాబా కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి.. కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన"సర్పంచ్ కొలిశేట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య..

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 12

పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, ఉన్నదని స్థానిక సర్పంచ్ కొలిశేట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య అన్నారు. మంగళవారం మండలపరిధిలోని తాడ్వాయి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జిల్లేపల్లి వెంకటయ్య కుమార్తె సంధ్య,కు కల్యాణలక్ష్మి, చెక్కులను ఆమెపంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికివినియోగించుకోవలన్నారు.కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చి దిదూతామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశేట్టి బుచ్చి పాపయ్య, 9 వ సభ్యులు జిల్లేపల్లి సుమన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోండమీది లక్ష్మినారాయణ,మునుకుంట్ల శీను,వల్లోజ్ శీను, గట్టు వెంకటేశ్వర్లు,వీరమళ్ళ వెంకటేశ్వర్లు,వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్‌లో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

## నర్సుల సేవలు అమూల్యమని డాక్టర్ పొట్లూరి సుమంత్ ప్రశంస

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 12

కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్‌లో మంగళవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ పొట్లూరి సుమంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ రోగి వ్యాధి నయం కావడానికి మందులు ఎంత ముఖ్యమో, మానసికంగా కోలుకోవడానికి నర్సుల ఆప్యాయతతో కూడిన సేవలు అంతే అవసరమని అన్నారు. రోగుల పట్ల ప్రేమ, సహనం, సేవాభావంతో వ్యవహరించే నర్సులు వైద్య రంగానికి వెన్నెముకలాంటివారని కొనియాడారు.హాస్పిటల్‌లో పనిచేస్తున్న నర్సులు లలిత, సత్య మాట్లాడుతూ,తమ సేవలను గుర్తించి ప్రత్యేకంగా నర్సుల దినోత్సవ వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నర్సులను సన్మానించారు. హాస్పిటల్ సిబ్బంది, వైద్యులు పాల్గొని నర్సులకు శుభాకాంక్షలు తెలిపారు.



# శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు...

మంత్రాలయం, మే 12 నీలగిరి వార్త



మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఏప్రిల్ నెల మే నెల 20 రోజులు గాను కరెన్సీ 2,69,28,176 రూ.కాయిన్స్,8,91,350 .రూ మొత్తం అమౌంట్ 2,78,19,526. రూబంగారు,15 గ్రాములు,వెండి,751 గ్రాములు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక్ నగర్‌లో మిన్నంటిన హనుమాన్ జయంతి ఉత్సవాలు:

## శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో భారీ అన్నదానం

**మల్కాజిగిరి, నీలగిరి వార్త**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వినాయక్ నగర్ నియోజకవర్గంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. శ్రీరామ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆంజనేయస్వామి విగ్రహానికి మరియు చిత్రపటానికి రంగురంగుల పూలతో విశేష అలంకరణ చేశారు. భక్తుల సమక్షంలో స్వామివారికి శాస్త్రోక్తంగా పాలాభిషేకాలు నిర్వహించారు.? పూజా కార్యక్రమాల అనంతరం భక్తుల కోసం భారీ ఎత్తున పులిహోర ప్యాకెట్లు, అన్నప్రసాదం మరియు ఎండ తీవ్రత దృష్ట్యా చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.'జై శ్రీరామ్', 'జై హనుమాన్' నినాదాలతో వినాయక్ నగర్ వీధులు మారుమోగాయి. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి, సేవా భావంతో ఈ వేడుకలను విజయవంతం చేయడం విశేషం.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కళ్లెపు సంతోష్ గౌడ్, వల్లభు టిల్లు యాదవ్, చెన్నోజు అనిల్ చారి, కళ్లెపు సాయి ప్రసాద్ గౌడ్, గణేష్ గౌడ్, రాహుల్, మహేష్, అలీ శ్రీనాథ్, గోరక్ సంతోష్, గట్టు వినయ్ గౌడ్, సుంకోజు తరుణ్ తేజ్, ఓరగంటి మహేష్, మెడబోయిన సాయికుమార్ ముదిరాజ్, కర్పే శివకుమార్, కల్లపు సురేందర్ గౌడ్ మరియు శ్రీరామ యువసేన సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



# దొంగతనాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి





**- తాండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**తాండూరు, మే 12 నీలగిరి వార్త :**

దొంగతనాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సూచించారు. మంగళవారం తాండూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించినారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని పలు కీలక రికార్డులను, క్రైమ్ రిజిస్టర్లను, పెండింగ్ కేసుల స్థితిగతులను ఆమె నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, ముఖ్యంగా పట్టణంలో దొంగతనాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, నిందితులను త్వరగా పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు.రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని తాండూర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. స్థానిక మత పెద్దలు, ప్రముఖులతో తక్షణమే పీస్ కమిటీ (శాంతి కమిటీ) సమావేశాలను ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనల్ అంశాలకు సంబంధించి పాత నేరస్తులు, రౌడీ షీటర్లు ,అనుమానితులపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైతే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో జాప్యం జరగకుండా పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాలని ఎస్పీ స్నేహ మెహ్రా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ , స్థానిక పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆగ్రహం.కామారెడ్డి పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ కాంగ్రెస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.కేంద్రమంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్నీ పోలీసులు అడ్డుకున్నారు.పోలీసుల కాంగ్రెస్ పార్టీ తోపులాటల మధ్యలో బండి సంజయ్ దిష్టిబొమ్మ, దహనం. బండి సంజయ్ తన పదవిని అడ్డుపెట్టుకుని కేసులను ప్రభావితం చేయాలని చూస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహావేశాలతో నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేనీ సందీప్ మాట్లాడుతూ,కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వెంటనే అరెస్ట్ చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న అధికారాన్ని ఉపయోగించి పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చి కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. హనీట్రాప్ కేసుల పేరుతో అసలు అంశాన్ని మళ్లించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో అందరికీ ఒకే న్యాయం ఉండాలని, కానీ బీజేపీ పాలనలో అధికారంలో ఉన్నవారికి ఒక న్యాయం, సామాన్య ప్రజలకు మరో న్యాయం జరుగుతోందని తీవ్రంగా విమర్శించారు. కేంద్ర మంత్రిగా ఉండి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ బాధితులపైనే కేసులు పెట్టించే పరిస్థితి తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. బండి సంజయ్ మంత్రి పదవిలో ఉన్నంత వరకు ఈ కేసులో నిష్పక్షపాత దర్యాప్తు జరగదని, వెంటనే ఆయనను పదవి నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, కామారెడ్డి రూరల్ అధ్యక్షులు రాజా గౌడ్, రామాగౌడ్, గుడుగుల శ్రీనివాస్, రామ్మోహన్, కాళ్ల గణేష్, అజ్మత్, ఆనందరావు, గ్యార సాయిలు, అంజద్, లడ్డు, కళ్లెం సత్యం, భూమణి బాలరాజు, వల్పిశెట్టి శెట్టి భాస్కర్, అన్వర్ అహ్మద్, జావిద్, గీరెడ్డి మహేందర్ రెడ్డి, మీసాల రమేష్, సాయిలు, ప్రభాకర్, హనుమాన్ల రాము, భరత్ టింకు, సుఫియాన్, వడ్ల సురేష్, దువల నరేష్, శేఖర్, పటేల్ కుమార్, ఫణీంద్ర, హనుమాన్ల రవి, శంకర్, ప్రవీణ్, అద్నాన్, అర్ఫాత్, లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ కార్యదర్శి లక్కపత్తిని గంగాధర్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా మక్త మహబూబ్ పేట్ లో హనుమాన్ జయంతి వేడుకలు..

**మియాపూర్ నీలగిరి వార్త**

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు మియాపూర్ మక్త మహబూబ్‌పేట్ హనుమాన్ టెంపుల్‌లో నిర్వహించిన శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం భక్తుల గోవింద నామస్మరణలతో అత్యంత వైభవంగా నిర్వహించారు.కాలనీ వాసులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావంతో పారాయణం నిర్వహించి శ్రీ ఆంజనేయ స్వామివారి కృపాకటాక్షాలను పొందారు.సంకటమోచనుడు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆశీస్సులు ప్రతి ఇంటిపై ఉండాలని అలాగే ప్రతి శనివారం సాయంత్రం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించబడుతుందని, కావున భక్తులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, గ్రామస్తులు కోరారు.



# ఫోక్సో కేసు నిందితుడు బండి భగీరథ ను కాపాడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వమే...!

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



పుట్టుక గురించి మాట్లాడే కేంద్రమంత్రి బండి సంజయ్ కు... కుమారున్ని ఎలా పెంచాలో తెలీదా...?కాంగ్రెస్ ఌబీజేపీ పార్టీల దోస్తీ తో... ఫోక్సో నిందితుడుని కాపాడుతుంది కాంగ్రెస్ సర్కార్ ..కాంగ్రెస్ పార్టీ మహిళా మంత్రులు బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ ఫోక్సో కేసు వ్యవహారంలో మౌనం ఎందుకు పాటిస్తున్నారో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. మహిళలే టార్గెట్ గా దాడులకు పాల్పడుతున్న బండి భగీరథును అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు నివాసంలో పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు.మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంపై తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల దోస్తానా బయటపడిందన్నారు ఫోక్సో కేసు వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్, కుమారుడిని కాపాడుతుందని ఆరోపించారు. మహిళలే టార్గెట్ గా బండి భగీరథ ప్రవర్తనలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు పుట్టుకల గురించి మాట్లాడే బండి సంజయ్ తన కుమారుడిని మాత్రం వక్ర బుద్ధితో పెంచారని, కనీసం చేసిన తప్పుని, తప్పుగా ఒప్పుకోకుండా కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్నాడన్నారు మంత్రి కొండా సురేఖ, సీతక్కలు. ఫోక్సో నిందితుడు బండి భగీరథ విషయంలో మౌనం ఎందుకు పాటిస్తున్నారో ప్రజలకు తెలుసని, మైనర్ ఆడబిడ్డకు అన్యాయం జరుగుతే స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. బండి భగీరథ దేశం నుంచి పారిపోకుండా లుక్ ఔట్ నోటీసులు జారీ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు రామతీర్థపు మాధవి, వెంగళ అనిత, మహిళా నాయకురాలు జంగిటి శ్రీనిధి, మామిండ్ల జమున, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, కొండ కనుకయ్య, నీలం శేఖర్, అంజద్ పాషా, లైసెట్టి మల్లేశం, గూడూరు మధు, ఉల్లెందుల హనుమంతు, నిమ్మశెట్టి రాజు, నరసయ్య, సంజీవ్, మంత సందీప్, సత్తిరెడ్డి, రాపెల్లి రాంబాబు, మామిండ్ల కనకయ్య, పెద్ది రాజు, రఫిక్, అసద్, షాహిద్, పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# వినాయక హాస్పిటల్లో ఘనంగా నర్స్ డే వేడుకలు

**తాండూరు, మే 12 నీలగిరి వార్త :**

వినాయక హాస్పిటల్లో నర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం తాండూర్ పట్టణంలోని వినాయక హాస్పిటల్లో నర్స్ డే సందర్భంగా స్టాఫ్ ,నర్సులతో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ, "మదర్ థెరిసా లాగా సిస్టర్స్ కూడా హాస్పిటల్‌లో సేవలు అందిస్తున్నారు. వారి సేవలను ఈ రోజు గుర్తు చేసుకుంటున్నాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండీ వర్ష్య ప్రశాంతి, 13వ వార్డు కౌన్సిలర్ సురేష్ నాయక్, హాస్పిటల్ మేనేజర్ విశాల్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హరిత మంత్రాలయం గా తీర్చిదిద్దుతాం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు

**ముందుకు వచ్చిన దాత పీవీ బద్రినాథ్ రావు**

**రూ.15 లక్షలతో పనులకు శ్రీకారం చుట్టిన పీఠాధిపతులు**

**మంత్రాలయం, మే 12 నీలగిరి వార్త**

మంత్రాలయం ను హరిత మంత్రాలయం గా తీర్చిదిద్దుతామని మఠం పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థులు స్వామిజీ అన్నారు. మంగళవారం పాణ్యం కు చెందిన ఉజ్వల వేద బృందావన్ అధినేత పీవీ బద్రినాథ్ రావు అనే దాత రూ. 15 లక్షల ఖర్చుతో స్థానిక డీవీజీ అతిథి గృహం వద్ద హైవై రోడ్డు లో డివైడర్ మధ్యలో ఉన్న మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసే పనులకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శ్రీ కారం చుట్టారు. మంత్రాలయం పట్టణంతో పాటు, శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అతిథి గృహాలు,తులసి వనం,గోశాల, బృందావనం గార్డెన్, సుశమీంద్రతీర్థుల పార్క్, గురు నివాస్, ప్రధాన రహదారుల్లో మొక్కలు నాటడం, వాటిని సంరక్షణించడం, పెంచే బాధ్యత పీవీ బద్రినాథ్ రావు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులకు ఉజ్వల వేద బృందావన్ సంస్థ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ట్యాంకర్లకు పూజలు చేసి మొక్కలకు నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు మాట్లాడుతూ దర్శనం కోసం వచ్చే భక్తులకు, గ్రామస్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం, సుందర, స్వచ్ఛ, హరిత మంత్రాలయం గా తీర్చిదిద్దుతామని అన్నారు. మూడు నెలల్లో మంత్రాలయం పచ్చదనం సంతరించుకుంటుందని అన్నారు. లక్షల్లో ఖర్చు చేసేందుకు ఉజ్వల వేద బృందావన్ అధినేత పీవీ బద్రినాథ్ రావు ముందుకు రావడం




అభినందనీయమని అన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, అనేక అభివృద్ధి పనులకు దాతలు ముందుకు వస్తున్నారని తెలిపారు. దాత బద్రినాథ్ రావు కు శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ ఆచార్, ప్రసన్న ఆచార్,ఏఏవో మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్ కే శ్రీనివాస్ రావు, సురేష్ కోణాపూర్, వెంకటేష్ జోషి, సుకుమార్, అబోడే త్రీస్టార్ హోటల్ మేనేజర్ రజనీకాంత్, కెనరా బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున, అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, ట్రాన్స్ కో ఏఈ గోవిందు, ఎంఈవో రాఘన్న, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడ పిల్లలకు విద్యతోనే విలువ అంగన్వాడీ కేంద్రల్లో అవగాహన కార్యక్రమం.

**మంత్రాలయం, మే 12 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ, చట్నీ హల్లి అంగన్వాడీ పాఠశాలల్లో ఆడపిల్లలకు విలువ ఇవ్వడం విద్యతో ఆమెకు అధికారం కల్పించడం అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లలకు చదువు ఇప్పిద్దాం – విద్యతో ఆమెకు అధికారం కల్పిద్దాం అనే పోస్టర్లను ప్రదర్శించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు చైతన్యపరిచారు. పుట్టుకను భారంగా భావించకుండా చదివించి ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని సూపర్‌వైజర్ సుమిత్ర పేర్కొన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటివి జరిగితే 1098 చైల్డ్ లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమిత్ర అంగన్వాడీ టీచర్లు ఫాతిమా, రజియా, ఇంద్ర, విజయమ్మ, నాగమ్మ ఆయా గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.





# కొవ్వూరులో ఘనంగా హనుమాన్ జయంతి

**జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు జక్కంపూడి రాజా, తోట రామకృష్ణ ప్రత్యేక పూజలు**

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మెరకవీధిలోని ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహ సంప్రోక్షణ కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగర్ల వీరాస్వామి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ, ఆయన సతీమణి దేవి దంపతులు ఈ ఆలయంలో సువర్చలాదేవి ఆంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను అందజేసి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా మాజీ శాసనసభ్యులు కొవ్వూరు వైసిపి ఇన్చార్జ్ తలారి వెంకట్రావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజానగరం నియోజకవర్గం పరిశీలకులు తోట రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై అభయ ఆంజనేయ స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. వేదాశీనిర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. స్వామివారు జగన్మోహన్ రెడ్డికి మంచి ఆయురారోగ్యాలను, శక్తియుక్తులను ఇచ్చి ప్రజా సంక్షేమానికి కృషి చేసే విధంగా మళ్లీ ఆయనను ముఖ్యమంత్రి చేసినప్పుడే ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆ విధంగా శ్రీ అభయాంజనేయ స్వామి వారు పార్టీని దీవించి మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అయ్యేవిధంగా శక్తిని ఇవ్వాలని ప్రార్థించినట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలనలో అనేక అబద్దాలకు గురైన ప్రజలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా లేకపోవడం వల్ల ఎటువంటి ఇబ్బందులను



ఎదుర్కొంటున్నామో, ఎటువంటి మోసాలకు గురయ్యామో ఇప్పుడిప్పుడే తెలుసుకుని జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయినప్పుడే ప్రజలంతా సంక్షేమాన్ని అందుకోగలరని జగన్ కోసం ఎదురు చూస్తున్నారని జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, తోట రామకృష్ణ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కంఠమనీ రమేష్, కొవ్వూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, గంగాధర నాగేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, గంట్రోతు సురేంద్ర , జుట్ట ఏడుకొండలు, శివ, ఇంటి వీర్రాజు, చౌటుపల్లి వీరన్న, పెద్దేవం గ్రామ సర్పంచ్ టీగిరిపల్లి వెంకటరావు, మురుకొండ శ్రీను, బోడపాటి హనుమంతరావు, గంటా చిరంజీవి, ఉప్పులూరు సూరిబాబు, పప్పొప్పుల లక్ష్మణరావు, చామకూరి సత్యనారాయణ, అడ్డూరి సుబ్బారావు, గుబతాల సురేష్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

.

# ఎంపీపీ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు నమా కొండబాబు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి ఎస్సీ కాలనీలో గల ఎంపీపీ స్కూల్ అభివృద్ధికి 6 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని స్థానిక టీడీపీ నాయకులు, స్థానిక సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు వెల్లడించారు. స్కూల్ ఆవరణ లోతట్టు ప్రాంతంగా మారి వర్షాకాలంలో నీరు బయటకుపోయే మార్గం లేక పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యం లో సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) నియోజవర్గ శాసనసభ్యుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. అలాగే స్కూలు పైకప్పు పాడైపోయి పాఠశాల అంతా వర్షం తో విద్యార్థుల ఇబ్బందులను కూడా ఎమ్మెల్యే కి తెలపగా, మరమ్మత్తులు కై నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు సర్వశిక్షా అభియాన్ ఈ.ఈ. గురవయ్య పాఠశాలను పరిశీలించారు .



# పదో తరగతి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ముప్పడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలోని సుందర సాయి ఫంక్షన్ హాల్‌లో సోమవారం పదవ తరగతి ఫలితాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు నియోజ కవర్గం ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేసే నగదును బహుమతిగా అందజేసిన శాసనసభ్యులు శాసనసభ్యులు మాట్లాడుతూ, కొవ్వూరు నియోజకవర్గం పదవ తరగతి ఫలితాల్లో 90% ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని, ముఖ్యంగా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన షేక్ షిఫా జువేరియా నియోజకవర్గానికి గర్వకారణమని

కొనియాడారు. నియోజకవర్గ టాపర్లుగా షేక్ షిఫా జువేరియా -- 592 మార్కులు, ఎం. నవనీత్ -- 584 మార్కులు, కె. వర్షిత భార్గవి -- 584 మార్కులు, ఎ. ధనశ్రీ -- 580 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచినందుకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కొవ్వూరు నియోజకవర్గంలోని మొత్తం 28 పాఠశాలలకు సంబంధించిన 1వ, 2వ, 3వ స్థానం సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యా రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా రాష్ట్ర



స్థాయిలో రాణించేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి , అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ , ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ , దాయన రామకృష్ణ , అర్జిల్లి రామకృష్ణ వేమగిరి వెంకట్రావు భావన రత్నకుమారి , పిల్లలమర్రి మురళీకృష్ణ బోడపాటి ముత్యాలరావు , సుంకర సత్తిబాబు , ఉప్పులూరి చిరంజీవి , చావా శ్రీనివాస్ , నామా కొండబాబు అనపర్తి ప్రసాద్ , బొల్లిన నాగేంద్ర , గారపాటి రామకృష్ణ కడదారి నవ్య వేల్పూరి శ్రీనివాస్ , నాలెం శ్రీనివాస్ ఎంఈఓ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# శ్రీ సరస్వతి శిశు మందిర్ 10 తరగతి లో టాప్ స్టూడెంట్స్ కు సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 10 వ తరగతి విద్యార్థి కి చిలుక శ్రీనిజకు సన్మానం చేశారు శ్రీ సరస్వతి స్కూల్ లో 500 పై పడిన విద్యార్థులకు వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో సిరి సన్మాన నిర్వహించి జ్ఞాపకాలు అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ వేములవాడ ప్రధాన ఉపాధ్యాయులు రాంప్రసాద్ మాతాలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఇచట స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మాతాజీలు 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు





# పరిశ్రమల ఏర్పాటుకు స్థల సేకరణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలములో పరిశ్రమల ఏర్పాటు కు అవసరమైన, అనువైన భూములను సేకరించే కార్యక్రమం చేపట్టామని తాళ్లపూడి తహశీల్దార్ లక్ష్మీ లావణ్య పేర్కొన్నారు. అటువంటి భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకురావాలని తహసీల్దార్ లక్ష్మి లావణ్య కోరారు. పది ఎకరాలు ఆపైన ఒక బ్లాక్ గా ఏర్పడి భూమి విక్రయించేవారు, మరియు లీజు కి ఇవ్వడానికి సముఖము గా ఉన్నవారు తాళ్లపూడి తహసీల్దార్ కార్యాలయం లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. రైతుల ఇష్టపూర్వకముగా మాత్రమే వారి అంగీకారం మేరకే ప్రభుత్వం ఈ భూములు తీసుకుంటారని, ఎవరినుండి భూములను బలవంతం గా తీసుకోరని ఏమైనా సందేహాలు ఉంటే తహసీల్దార్ కార్యాలయం లో సంప్రదించ వచ్చని ఆమె పేర్కొన్నారు. కావున భూములు గల రైతులు పరిశ్రమల ఏర్పాటుకు సహకరించ వలసినదిగా కోరారు.



## పోతంగల్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం.

**కోటగిరి, మే 12, నీలగిరి వార్త ప్రతినిధి.**

పొంతగల్ గ్రామం లో బీజేపీ కార్యకర్త శేట్టి సాయిలు తండ్రి గారు పెద్ద సాయిలు అనారోగ్యం తో మరణించడం జరిగింది స్థానిక బీజేపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బాన్సువాడ బీజేపీ నాయకులు. ఎన్నారై కోనేరు శశాంక్ తక్షణమే స్పందించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు మార్కలి ప్రకాష్ పటేల్,మాజీ వైస్ ఎంపీపీ బాలగంగాధర్ టాక్రె, బూత్ అధ్యక్షులు గోవురు రమేష్,ప్రధాన కార్యదర్శి శెట్టి గంగారాం, కోటగిరి మండల అధ్యక్షులు ఏముల నవీన్, రుద్రూర్ మండలం అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## హిందూ ఏక్తా యాత్ర..

### తిమ్మాపూర్ మండల బిజెపి శ్రేణులు...

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కేంద్రమంత్రి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లో నిర్వహించిన హిందూ ఏక్తా యాత్ర కార్యక్రమానికి తిమ్మాపూర్ మండల బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు ,కార్యకర్తలు మహాత్మానగర్లోని శ్రీ తపాలా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ప్రాంగణ వేదిక నుంచి కరీంనగర్ లోని వైశ్య భవన్ కు వాహనాలతో ర్యాలీగా హిందూ ఏక్తా యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రతి ఏటా హిందూ ఏక్తాయాత్రను నిర్వహిస్తున్నారని తెలిపారు. హిందువుల ను సంఘటితం చేయడమే లక్ష్యంగా గత 16 సంవత్సరాలుగా హిందూ ఏక్తా యాత్ర కరీంనగర్లో ఘనంగా , ఓ గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమంగా కొనసాగుతుందన్నారు.



## గ్రామంలో పోలీస్ తనిఖీలు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం పట్టణ పోలీస్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి పట్టణ సి.ఐ పర్స రమేష్ మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ప్రజల భద్రతే ముఖ్యం అన్నారు. వాహనాలు తనిఖీ చేసి సరియైన పత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాల ద్వారా నేరాలను నిర్మూలన చేయవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సిఐ వెంట మందమర్రి ఎస్సై నరేష్, రామక్రిష్ణ పూర్ ఎస్సై శ్రీధర్ ఉన్నారు..



## కన్నీటి సంద్రమైన హన్మాజీపేట.. వడదెబ్బతో మృతి చెందిన జంకె మల్లేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కన్నీటి వీడ్కోలు.. మల్లేశం అంతిమ యాత్రలో కదిలివచ్చిన జనవాహిని



గ్రామస్తులతో ఎంతో కలివిడిగా ఉంటూ, వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన జంకె మల్లేశం (40) అకాల మరణం వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామాన్ని కన్నీటి సంద్రంలో ముంచెత్తింది. సోమవారం వడదెబ్బతో ఆయన కన్నుమూశారు. నిన్నటి వరకు తమ మధ్య తిరుగుతూ అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వ్యక్తి ఇకలేరన్న వార్తను గ్రామస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు.మల్లేశం గతంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాత్కాలిక పద్ధతిలో ఉపాధ్యాయుడిగా సేవలందించారు. కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో ఆయనది విలక్షణమైన శైలి. ఆయన వద్ద విద్యాబుద్ధులు నేర్చుకుని నేడు వివిధ ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గురువు మరణవార్త విని తల్లడిల్లిపోయారు. తాము ఈ స్థాయిలో ఉండటానికి మల్లేశం సార్ నేర్పిన క్రమశిక్షణే కారణమని వారు ఆయన సేవలను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.మల్లేశం మరణవార్త తెలియగానే వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన గ్రామస్తులు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో హన్మాజీపేటకు చేరుకున్నారు. గ్రామంలో ఎటుచూసినా విషాద ఛాయలు అలుముకున్నాయి. మంగళవారం జరిగిన అంతిమ సంస్కారాల్లో ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబ సభ్యుల రోదనలు చూసి అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరి కళ్లు చెమర్చాయి.

# సనాతన ధర్మం ప్రపంచంలో ప్రధాన మతంగా మారుతుంది

**అఖిల భారత ఇస్కాన్ ఉపాధ్యక్షులు హెచ్. జి. మహామాన్ ప్రభుజీ**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

పాశ్చాత్య దేశాలు తోపాటు అనేక దేశాలలో వేగంగా విస్తరిస్తున్న సనాతన ధర్మం భవిష్యత్తులో ప్రపంచంలో ప్రధాన మతంగా మారుతుందని అఖిల భారత ఇస్కాన్ ఉపాధ్యక్షులు హెచ్. జి. మహామాన్ ప్రభుజీ పేర్కొన్నారు. హైదరాబాద్, దూలపల్లి, డి.ఆర్.ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో విద్యార్థులకు గీత పారాయణం వేసవి శిక్షణ శిబిరం 11 రోజులపాటు ఇస్కాన్ కుకట్ పల్లి ఆధ్వర్యంలో జరిగాయి. మంగళవారం స్కూల్ ప్రాంగణంలో గీత పారాయణం వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో హెచ్. జి. మహామాన్ ప్రభుజీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పవిత్ర భగవద్గీత మానవాళికి ఒక జీవనాధారంగా విస్తృతంగా పరిగణించబడుతుందని, ఎందుకంటే ఇది దైనందిన జీవితంలోని భావోద్వేగ, నైతిక మరియు ఆచరణాత్మక పోరాటాలను ఎదుర్కోవడానికి ఆచరణాత్మకమైన, శాశ్వతమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, "ఆత్మసాక్షాత్కారానికి ఒక మార్గదర్శి"గా పనిచేస్తుందని తెలిపారు. భగవద్గీత కేవలం ఒక మత గ్రంథం మాత్రమే కాకుండా, నేటి సంక్లిష్ట ప్రపంచంలో వ్యక్తులు తమ జీవిత లక్ష్యాన్ని కనుగొనడానికి, ఒత్తిడిని నిర్వహించుకోవడానికి మరియు నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడే ఒక తాత్విక మార్గదర్శియని అన్నారు. భగవద్గీత విద్యార్థులకు ఏకాగ్రత, ఒత్తిడి నిర్వహణ మరియు కర్తవ్యం వంటి ముఖ్యమైన జీవిత పాఠాలను అందిస్తుందని, తద్వారా ఇది విద్యావిజయానికి మరియు వ్యక్తిగత ఎదుగుదలకు ఒక విలువైన మార్గదర్శిగా నిలుస్తుందని, కావున రోజు విద్యార్థులు భగవద్గీత పారాయణం చేయాలనీ కోరారు. డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ డైరెక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ భగవద్గీత సార్వత్రిక సత్యాల సిద్ధాంతం, అలాగే నైతిక మరియు ఆధ్యాత్మిక వికాసానికి సంబంధించిన గ్రంథం అని, భగవద్గీతను పఠించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, తల్లితండ్రులు తమ పిల్లలకు భగవద్గీత ప్రాముఖ్యతను తెలియజేయాలి, ఎందుకంటే అది వారిలో ఆత్మపరిశీలన అలవాటును పెంపొందించడానికి మరియు జీవితం పట్ల ఆచరణాత్మక దృక్పథం వైపు వారిని నడిపించడానికి సహాయపడుతుందని




అన్నారు. డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ ప్రిన్సిపాల్ ఐ. వేణుగోపాల్ మాట్లాడుతూ భగవద్గీతలోని జ్ఞానం విద్యార్థి జీవితంలో నిజమైన వికాసానికి తోడ్పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గత నాలుగు సంవత్సరాల నుండి డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ లో గీత పఠనం వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇస్కాన్ కుకట్ పల్లి అధ్యక్షులు మహా శిరింగ్ ప్రభుజీ మాట్లాడుతూ సానుకూల దృక్పథంతో సమతుల్య జీవితం గడపడం కోసం విద్యార్థులకు గత 38 సంవత్సరాలుగా గీత పఠనం శిక్షణ శిబిరాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, డి.ఆర్.ఎస్.ఐ.ఎస్ లో 70 మంది ఉపాధ్యాయులు, వాలంటీర్ లతో దాదాపు 260 మంది విద్యార్థులకు గీత పఠనం తోపాటు శ్లోక పఠనం, కీర్తనలు పాడడం, వైదిక కథలు, సంస్కారం, నాటకాలు, సాంప్రదాయ నృత్యాలలో శిక్షణ ఇచ్చామని తెలిపారు. వందలాది మంది విద్యార్థులు హాజరైన ఈ కార్యక్రమానికి ధవళ్ చండే కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు తిరునగరి వెంకటాద్రి స్వామి, హర్షవర్ధన్ స్వామి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. హనుమాన్ జన్మ దినోత్సవము సందర్భంగా ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య , గడప శేఖర్ , సిరిపురం శ్రీనివాస్ , సల్ల మల్లేశం , బూట్లకరుణాకర్, రాజేంద్రప్రసాద్ , రాజిరెడ్డి , సుధాకర్ రెడ్డి, మృత్యుంజయం , కొట్టాల శ్రీనివాస్ , చిందం అంజి , చిందం మహేష్ లతోపాటు కాలనీ ప్రజలు, మహిళా భక్తులు పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోళ్ళ వేగవంతంపై ప్రత్యేక దృష్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలతో సమస్యల పరిష్కారం రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, ప్యాక్స్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడానికి, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఇతర సిబ్బంది తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలు చేస్తూ, కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రైతుల నుండి తూకం వేసి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి షర్ఫుద్దీన్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, నూకలమర్రి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజం మంగళవారం తనిఖీ చేశారు. అలాగే మిగతా మండలాల ప్రత్యేక అధికారులు, మండలాల తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు.



## శివకేశవ ఆలయంలో ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు..

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 12:**



గట్టుప్పల మండలం తేరటిపల్లి లోని చారిత్రాత్మక శ్రీ శివ కేశవ ఆలయంలో మంగళవారం శ్రీ హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ కార్యదర్శి శ్రీరామదాసు సత్యనారాయణ నేతృత్వంలో పలువురు భక్తులు హనుమాన్ చాలీసా పఠించి స్వామి గారికి అభిషేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని పలువురు ప్రముఖులు పూజా కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఐజేయు రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, వైస్ చైర్మన్ తేలుకుంట్ల మోహన్ దాసు, ప్రధాన కార్యదర్శి గంజి మారయ్య, సహకార్యదర్శి వరకాల నరసింహ, తేలుకుంట్ల రాంబాబు, ప్రముఖ సంఘ సేవకులు గంజి పెద్ద మారయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు పేర్వాల సోక్కయ్య, గంజి కొండయ్య, కే బ్రహ్మయ్య తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న.

# తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తిరుమల దేవి.

# దేవాలయంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానమును మంగళవారం మధ్యాహ్నం తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తిరుమలాదేవి సందర్శించారు ఆలయానికి విచ్చేసిన తిరుమలా దేవి కి ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వర్రావు, సిరివోలు శ్రీధర్ రావు ఆలయ ప్రధానార్ధకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.దేవాలయములో ఈ రోజు హనుమాన్ జన్మోత్సవం వైభవంగా నిర్వహించబడినది.భద్రకాళి దేవాలయ దత్తత దేవాలయమైన శ్రీ చెరువులో ఆంజనేయస్వామి దేవాలయములో హనుమాన్ జయంతి ఉత్సవములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అభిషేకములు నిర్వహించిన తదుపరి హటరీమము నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఘనంగా స్వాగతం పలికిన.

### తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, టిపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి వరంగల్ తూర్పు నియోజకవర్గం కొండా దంపతుల నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో దామెర క్రాస్ రోడ్ వద్ద ఘన స్వాగతం పలికిన భారీ గజమాలవేసి శాలువలతో సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో దామెర క్రాస్ రోడ్ వద్ద ఘన స్వాగతం పలికిన వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంకా ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, కొత్తపెల్లి శ్రీనివాస్, ఇనాయత్ అక్తర్, భాషాపాక సదానందం, మబ్బు ప్రవీణ్, సిద్ధం రాము చిన్న పటేల్, కత్తెరసాల శ్రీధర్, బెడుద వీరన్న, కురుమిళ్ళ సంపత్, ముష్కమల్ల సుధాకర్, భైరబోయిన దామోదర్ యాదవ్,తొగర్ క్రాంతి, క్యాతం రవీందర్, దామెర రాజ్ కమల్, పల్లం రవి, కోడం శివకృష్ణ, పగడాల సతీష్, దామర కొండ కరుణాకర్, జంగం ప్రభాకర్, ఠాకూర్ బజరంగ్ సింగ్ తదితరులు పెద్ద ఎత్తున 60 కార్లలో మహేష్ కుమార్ గౌడ్ కి స్వాగతం పలికేందుకు బయలుదేరి వెళ్లారు.



## తెలంగాణ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడికి ఘనంగా స్వాగతం పలికిన.

### వరంగల్ డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథి మహేష్ కుమార్ గౌడ్ పరకాల నియోజకవర్గం ముస్తాల పెల్లి గ్రామంలో ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో విచ్చేసిన సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ శాలువా కప్పి స్వాగతం పలకడం జరిగినది కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, భూపాలపల్లి శాసనసభ్యులకు గండ్ర సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరాటే ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకుడు అయితే క్రాంతి, ఆరెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలాధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఓరుగల్లు శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా.

### హనుమాన్ జయంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అతిపురాతన ప్రాచుర్యమైనటువంటి శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం మట్టేవాడలో మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవలు అంగరంగ వైభవంగా జరిగినది ఉదయం స్వామివారికి అభిషేకము వడమాల, ఆకు పూజ, తీర్థ ప్రసాదాల వినియోగం జరిగినది సాయంత్రం పదివేల తమలపాకులతో స్వామివారికి అర్చన ఆకు పూజ భక్తులందరు సామూహికంగా 21సార్లు హనుమాన్ చాలీసా పారాయణం హారతి నైవేద్యాలతో అంగరంగ వైభవంగా జరిగినది ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఇరుకుల్ల రమేష్ బెజుగం రజినీకాంత్, కొత్త వెంకటకృష్ణ,ఫనీష్ అలాగే దీవ్వెల నాగరాజు,శ్రీనివాస్ మహిళా భక్తులు ఇరుకుల్ల రాజమణి, కొత్త మాధవి, జులంటి లక్ష్మీకాంత, బెజుగం వనిత, పాలరాపు వనజ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచారి, కృష్ణమాచారీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.





## జనగణన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి.

### క్షేత్రస్థాయిలో జనగణన ప్రక్రియ పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ సుబ్బారాజు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జనగణన--2027 ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని హైదరాబాద్ జనగణన శాఖ జాయింట్ డైరెక్టర్ డి. సుబ్బారాజు అధికారులకు సూచించారు. మంగళవారం హనుమకొండలోని 28వ డివిజన్ పరిధిలో గోవిందరాజుల గుట్ట, సత్యం లేన్, స్టేషన్ రోడ్ ప్రాంతాల్లో జరుగుతున్న జనగణన ఎన్యుమరేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే నిర్వహణ, వివరాల నమోదు విధానం, ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పలు సూచనలు చేశారు.ప్రతి కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జనగణన దేశాభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో జనగణన శాఖ సెక్షన్ ఆఫీసర్ సతీష్, రెవెన్యూ అధికారి బి. శ్రీనివాస్, ఆర్ఐ అశోక్ కుమార్, వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్ కుమారస్వామి, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు హాజరయ్యారు.



## చంద్రశేఖర్ కు ఎంపీ రవిచంద్ర నివాళి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మే, 12:**

గాయత్రి గ్రానైట్ కంపెనీ మాజీ మేనేజర్ చంద్ర శేఖర్ సింగ్ కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మంగళవారం నివాళులు అర్పించారు. గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన ఆయన మృత దేహాన్ని ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల బ్లూ సీ విల్లాలోని ఆయన నివాసం లో ఉంచారు. ఎంపీ రవిచంద్ర, సతీమణి విజయలక్ష్మి, సోదరుడు వద్దిరాజు కిషన్ తదితరులు జూ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలతో నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పి, సానుభూతి ప్రకటించారు. ఎంపీ రవిచంద్ర తో పాటు ప్రముఖులు అర్జెసి కృష్ణ, శాఖమూరి రమేష్, పారా నాగేశ్వరరావు, పారుపల్లి ఉషాకిరణ్, ఇనుగుర్తి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ సింగ్, ఎంపీ రవిచంద్ర తనయులు వద్దిరాజు శ్రీనివాస్, సాయి నిఖిల్, నాగరాజు, కంపెనీ సిబ్బంది తదితరులు చంద్రశేఖర్ కు శ్రద్ధాంజలి ఘటించారు.



## రామన్నపేటలో ఆధ్యాత్మిక వైభవం

### నేడు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ.. హాజరుకానున్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మే 12 :**

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట ఆధ్యాత్మిక శోభతో పునీతమైంది. శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రతి ఇంటి నుంచి మహిళలు జల బిందెలతో తరలివచ్చి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. పాలాభిషేకాలు, నదీ స్నానాలు, గ్రామ ఊరేగింపుతో డివిజన్ అంతా భక్తిపారవశ్యంలో మునిగిపోయిందినేడు పుణ్యఘట్టం..బుధవారం ఉదయం 9 గంటల 24 నిమిషాలకు వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున పెద్దమ్మ తల్లి, పంచముఖి నాగేంద్రుడు, జంటనాగుల విగ్రహ ప్రతిష్ఠాపన కన్నులపండువగా జరగనుంది. ఈ చారిత్రక వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. యంత్రస్థాపన, ప్రాణప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరికీ మహా అన్నదానం ఏర్పాటు చేశారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నగర సేవలు మరింత మెరుగుపడాలి.

**ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం ఉండొద్దు.**

**పారిశుద్ధ్య నిర్వహణలో రాజీలేదు.**

**కలెక్టర్, ఇంచార్జి కమిషనర్ చాహాత్ బాజ్‌పాయ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగర సేవలు మరింత మెరుగుపడాలని హన్మకొండ జిల్లా కలెక్టర్, ఇంచార్జి కమిషనర్ చాహాత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిడబ్లుఎంసి ప్రధాన కార్యాలయం లో గ్రేటర్ వరంగల్ నగరంలో పారిశుధ్యం, ప్రజా సేవలు, ఆదాయ వనరుల బలోపేతం, వ్యర్థాల నిర్వహణ, వాహనాల వినియోగం, పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై కలెక్టర్, ఇంచార్జి కమిషనర్ చాహాత్ బాజ్‌పాయ్ సంబంధిత జీడబ్ల్యూఎంసీ వింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా ప్రతి విభాగం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.నగరంలో వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రధాన రహదారులపై సంచరించే వీధి పశువులను వెంటనే గోశాలలకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.స్వచ్ఛ ఆటోల పంపిణీ, వాటి సమర్థ వినియోగం, ఫ్యూయల్ బంక్ నిర్వహణ, వాహనాల విభజన, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ అంశాలపై సమీక్షించారు.ఫ్యూయల్ బంక్ హ్యాండింగ్ ఓవర్ ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైన చోట కార్మికుల భర్తీ చేపట్టాలని సూచించారు.ఎఫ్ఎస్‌టీపీ నిర్వహణ పక్కాగా జరగాలని, డీ-స్లడ్జింగ్ ఆపరేటర్లు సేకరించిన మలినాలను ఎఫ్ఎస్‌టీపీలోనే డంప్ చేసేలా కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సి అండ్ డి వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల పురోగతి, గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ వసూళ్లపై సమీక్షించి ఆదాయ వనరులను మరింత బోపేతం చేయాలని పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోర్టల్ అసెస్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి నగర ర్యాంకింగ్ మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మరమ్మతులు చేసిన




వాహనాల వినియోగ స్థితి, బయోమైనింగ్ పనుల పురోగతి, అక్రమ హోర్డింగ్స్ సర్వే, జీఐఎస్ సర్వే ప్రతిపాదనలు, స్వీపింగ్ యంత్రాల రోజువారీ పనితీరు అంశాలపై సమగ్రంగా చర్చించారు.పార్కుల నిర్వహణను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా కొత్త పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సరీ పెంపక కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.వసూలు చేయలేని ఆస్తి పన్నుల డిమాండ్లపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్న కలెక్టర్, ఇంచార్జి కమిషనర్ చాహాత్ బాజ్‌పాయ్ నగరాభివృద్ధి, పారిశుధ్య నిర్వహణలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, సీపీ రవీంద్ర రాడేకర్, ఉప కమిషనర్లు బిర్రు శ్రీను, సమ్మయ్య, సీహెచ్‌వో రమేష్, ఈఈలు రవి కుమార్, సంతోష్ బాబు, మాధవి, మహేందర్, హెచ్‌వో లక్ష్మారెడ్డి, టీఓ రామకృష్ణ, మెప్మా టీఎంసీలు రమేష్, వెంకట్, ఆస్కి రాజ్‌మోహన్, పర్యవేక్షకులు సంతోష్, ఆనంద్, శానిటరీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌కు ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి చేయాలి


**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ**

**వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మే 12:

ఖరీఫ్ సాగు సీజన్‌కు ముందే రైతు రిజిస్ట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, రవాణా శాఖ, సీడ్ కార్పొరేషన్, పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు. రైతు సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విత్తన గోదాములు, సీడ్ షాపులపై నిరంతరం తనిఖీలు నిర్వహించి విత్తనాల నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ పొందిన విత్తన షాపుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొంతమంది వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతూ రైతులను మభ్యపెట్టి నకిలీ విత్తనాలను విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి మోసాలను అరికట్టేందుకు రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రైతు వేదిక సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) పాల్గొని గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందాలు చేపట్టిన చర్యల అనంతరం క్రమం తప్పకుండా మీడియా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తనాలపై సమాచారం అందించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచాలని




తెలిపారు. రైతులను అప్రమత్తం చేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఏఈవోలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వంద శాతం క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు రిజిస్ట్రీని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచిస్తూ, ప్రతి ఏఈవో రోజుకు 20 రైతు రిజిస్ట్రీలు, ప్రతి ఎంఏవో 30 రైతు రిజిస్ట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామాల్లో రైతు రిజిస్ట్రీ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సాగు ప్రారంభానికి ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతు రిజిస్ట్రీ ఆధారంగానే అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరా నిర్వహించబడుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారీ డి.పుల్లయ్య, వ్యవసాయ, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వారం, పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలి

**ధాన్యం అమ్మిన రైతులకు వెంటనే డబ్బులు పంపిణీ చేయాలి**

**నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్**

చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, మే 12:

నల్గొండ జిల్లా చండూరు రెవెన్యూ డివిజన్ పరిధికో రానున్న వారం ,పది రోజుల్లో దాన్యం సేకరణను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం అయన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి చండూరు ఆర్డీవో కార్యాలయంలో ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, తహ సిల్దార్లు, ఏటీఎంలు,పి ఏ సి ఎస్ కేంద్రాల ఇంఛార్జీలు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్యాగింగ్ చేసిన మిల్లులకే ధాన్యం పంపించాలని, అలా కాకుండా ఇతర మిల్లులకు పంపిస్తే సంబంధిత సెంటర్ ఇంచార్జిలను సస్పెండ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం నుండి కనీసం 40 లారీలు ఏర్పాటు చేసి డివిజన్ పరిధిలోని ధాన్యాన్ని మిల్లులు పంపించేందుకు వినియోగించాలన్నారు. డివిజన్ లో 37వేల 300 మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 17వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని, మరో 21 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉందని, మునుగోడు మండలంలో అత్యధికంగా ధాన్యం సేకరించాల్సి ఉందని చెప్పారు. లారీల కొరత లేకుండా ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం లారీలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్రతి తహసిల్దారు 10 లారీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిరోజు అవసరమున్న కేంద్రాలకు లారీలు వెళ్లేలా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ట్యాబ్ ఎంట్రీ వెంటనే వేయాలని, ఇప్పటివరకు ధాన్యం అమ్మిన రైతుల ధాన్యం వివరాలు బుధవారం మధ్యాహ్నం లోగా టాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని పరిశీలించి రైతు సమక్షంలోనే తూకం వేసి మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రంలో వచ్చిన తూకానికి, మిల్లుల వద్ద తూకానికి తేడా రాకూడదని చెప్పారు. గ్రేడ్ ఏ, కామన్ వెరైటీలు వేరువేరుగా పంపించాలని, ఎట్టి పరిస్థితుల్లో వాటిని కలిపి పంపించకూడదన్నారు. దగ్గర మిల్లులకు



రెండు, మూడు ట్రిప్పులు పంపించాలని, మిర్యాలగూడ లాంటి దూర ప్రాంతానికి ఒక ట్రిప్ లారీలు పంపించాలన్నారు. రానున్న వారం, పది రోజులు ప్రతిరోజు ఉదయం 5 గంటలకే లారీ అవసరం ఉన్న సెంటర్ ఇన్చార్జీలు ఒక మనిషిని తీసుకుని ఆర్టీవో ఏర్పాటు చేసిన పాయింటు వద్దకు వెళ్లి లారీలు తీసుకుని సెంటర్ కు వెళ్లి ధాన్యం లోడ్ చేసి మిల్లులకు పంపించాలన్నారు. లారీల చెల్లింపులకు తహసిల్దార్ ల వద్ద అడ్వాన్సు నిధులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులు కూడా వెంటనే చేయాలన్నారు. ఈ నెల 16, 17, 18 తేదీలలో వర్షసూచన ఉన్నందున ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని తరలించడం వేగవంతం చేయాలని చెప్పారు. ధాన్యం సేకరణ పూర్తయ్యే వరకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. ధాన్యం సేకరణపై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు అధికారులు తక్షణమే స్పందించి వివరణ ఇవ్వాలని ఆదేశించారు.ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. ? వీరి వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం ,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# మండల వ్యాప్తంగాఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**మునగాలలో వెల్లివిరిసిన భక్తి పారవశ్యం**

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: మే 12:

మునగాల: మండల కేంద్రంతో పాటు, వెంకట్రాంపురం గ్రామంలో హనుమాన్ జయంతిని మంగళవారం భక్తులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర భక్తాంజనేయ స్వామిదేవాలయం నుండి డీజే చప్పుళ్ల మధ్య గ్రామంలో జై హనుమాన్, జై హనుమాన్ అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో భక్తులు హాజరయ్యారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, శ్రీరాముని నమ్మిన బంటు హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం హిందువులకు గర్వ కారణమని అన్నారు ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని కోరారు దీంతో మునగాల గ్రామంలో భక్తి భావం వెల్లి విరిసింది అనంతరం పులిహోర, పానకం తయారుచేసి భక్తులకు పంపిణీ చేశారు,ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు...





# కార్మికులు ఆందోళన చెందవద్దు

**సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కట్టుబడి ఉంది.**

**అర్జీ-3 ఏపీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి**

కమాన్ పూర్ నీలగిరి వార్త: మే 12.

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తోందని అర్జీ-3 ఏపీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు రామగిరి మండలం సెటినరీ కాలనీ ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ మరియు రాష్ట్ర మినిమం వేజ్ బోర్డ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , అలాగే సింగరేణి సంస్థ సీ ఎండి ని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఆందోళనలు, సమస్యలు మరియు సంస్థ అభివృద్ధికి సంబంధించిన అంశాలను సుదీర్ఘంగా వివరించినట్లు చెప్పారు.దీనికి స్పందించిన రాష్ట్ర మంత్రులు, సీఎం సలహాదారులు మరియు సీ ఎండి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మెడికల్ బోర్డు వ్యవహారంలో జరిగిన అవకతవకలను ప్రస్తావిస్తూ, అన్ఫిట్ పేరుతో కార్మికుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసిన పరిస్థితులు పునరావృతం కాకుండా నిజాయితీగా వ్యవస్థ కొనసాగించాలని కోరినట్లు చెప్పారు.అదేవిధంగా పెరెక్స్‌పై ఐటీని సింగరేణి సంస్థ నుండే చెల్లించడం, సంతింటికల సమస్యల పరిష్కారం, కొత్త గనులు ప్రారంభించకపోవడం వల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గిపోతున్న నేపథ్యంలో వెంటనే కొత్త బొగ్గు గనులు ప్రారంభించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికులకు వేజెస్ అమలు చేయాలని జనక్ ప్రసాద్ కోరగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ఆధ్వర్యంలో చర్చలు కొనసాగినట్లు వెల్లడించారు.సింగరేణి సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు రాష్ట్ర మంత్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే సమావేశం జరిగి సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని, కార్మికులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోట రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు వుయ్యాల కుమారస్వామి, జిఎం కమిటీ సభ్యులు ఎల్లంకి రావు, పిట్ కార్యదర్శులు రామిడ్ల మనోహర్, కె ఎన్ చారి, ఎనగందుల సదానందం, రెసిడెంటల్ కమిటీ సభ్యులు బుద్దే సదానందం, సోషల్ మీడియా ఇంచార్జి మేకల మారుతి యాదవ్,నాయకులు అర్జున్,ఇంద్రసేన రెడ్డి,సతీష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



